క్లుప్తంగా

నాట్కో ట్రస్టుకు అవార్డు



గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో నన్నపనేని లోకాదిత్యుడు, సీతారావమ్మ స్మారక నాట్కో క్యాన్సర్ సెంటర్‌ను రూ. 45 కోట్లతో నిర్మించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న నాట్కో ట్రస్టుకు అవార్డు లభించింది. గుంటూరులో గురువారం జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నాట్కో ట్రస్టు వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివరావు, నాట్కో ట్రస్టు కో ఆర్డినేటర్ యడ్లపాటి అశోక్‌కుమార్ అవార్డు అందుకున్నారు.

నేడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

నెహ్రూనగర్: నగరంలో అన్న క్యాంటీన్లను శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో పల్నాడు బస్టాండ్, చుట్టుగుంట, మిర్చి యార్డ్, తూర్పు నియోజకవర్గంలో బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్, నల్లచెరువు రిజర్వాయర్, ప్రత్తిపాడు నియోజకవర్గంలో అడవితక్కెళ్లపాడు డీటీసీ ఆఫీస్, నగరాలలోని ఐడీ హాస్పిటల్ వద్ద క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

కేరళ వరద బాధితుల సహాయార్థం నిధి సేకరణ



లక్ష్మీపురం: కేరళలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా వయనాడ్ జిల్లాలో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. మానవతా దృక్పథంతో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి సేకరించిన రూ. 24,500ను ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తికి గురువారం నేతలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ గుంటూరు జిల్లా నాయకత్వం ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలతో పాటు ప్రకృతి విపత్తులు సమయంలో మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాత గుంటూరు ఎస్‌హెచ్‌ఓగా సోమయ్య



పట్నంబజారు: పాత గుంటూరు పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వై. వీరసోమయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా నెల్లూరు నుంచి ఆయన ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న రమేష్‌బాబును వీఆర్‌కు పంపారు. 2007 బ్యాచ్‌కు చెందిన వీర సోమయ్య నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎస్ఐగా పని చేశారు. 2017లో సీఐగా పదోన్నతి పొందిన ఆయన నెల్లూరు జిల్లాలోని స్టేషన్లతో పాటు వివిధ విభాగాల్లో విధుల్ని నిర్వర్తించారు.

రీజినల్ లేబొరేటరీలో పరికరాలు ప్రారంభం



గుంటూరు మెడికల్: డిజిటల్ యుగంలో ప్రజలకు మెరుగైన, సత్వర సేవలందించడానికి గుంటూరు వైద్య కళాశాల ఆవరణలోని రీజినల్ లేబొరేటరీలో అధునాతన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ల్యాబ్ ఇన్‌చార్జి, సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్ డాక్టర్ జి.శోభారాణి గురువారం డిజిటల్ పీహెచ్ మీటర్, కండక్టవిటీ మీటరు, టీడీఎస్ మీటరులను ప్రారంభించారు. ఐపీఎం డైరెక్టర్ నూతలపాటి పూర్ణచంద్రరావు సహకారం, ప్రోత్సాహంతో రీజినల్ లేబొరేటరీలో డిజిటల్ పరికరాలను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఎనలిస్ట్, ఐపీఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్, జూనియర్ ఎనలిస్ట్ జయప్రకాష్, జయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్లు నాగేశ్వర్‌రెడ్డి, ధనలక్ష్మి, రామకృష్ణ, శాంపిల్ టేకర్స్ కె.వాణి, వి.శివకుమార్ పాల్గొన్నారు. ముందుగా లేబొరేటరీ ఆవరణలో డాక్టర్ శోభారాణి జాతీయ జెండా ఆవిష్కరించారు.

గగనాన త్రివర్ణ పతాక రెపరెపలు



నగరపాలక సంస్థ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న మేయర్ కావటి, పక్కన నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

నెహ్రూనగర్ : 78వ స్వాతంత్య్ర వేడుకలు నగరంలో గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. స్వేచ్ఛా వాయువులు అందించిన స్వాతంత్య్ర సమరయోధులకు ఘన నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్య్రం రావడానికి ప్రాణత్యాగాలు చేసిన ప్రముఖుల గురించి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. వారి స్ఫూర్తితో యువత ముందుకుసాగాలని సూచించారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో వేడుకలు

ఎందరో ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్య్రమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, జిన్నా టవర్ సెంటర్, ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల పెరేడ్ తిలకించి, గౌరవ వందనం స్వీకరించారు. విధుల్లో ప్రతిభ కనబరచిన నగర పాలకసంస్థ ఉద్యోగులకు, ప్రజారోగ్య కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం హిమని సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డెప్యూటీ కమిషనర్లు సీహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.వెంకటలక్ష్మి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ. ఎం.శ్యాం సుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి, ఏడీహెచ్ రామారావు, మేనేజర్ ప్రసాద్, డీఈఈ మహ్మద్ రఫీక్, ఎన్‌సీసీ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో వేడుకలు

లక్ష్మీపురం: గుంటూరు కన్నవారితోట లోని జీఎస్టీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. పేరేడ్‌లో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, వ్యాపారస్తులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ బి. లక్ష్మీనారాయణ, ఏసీలు నాగరాజు, రవికుమార్, సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్, మూర్తి, నవీన్, సురేష్, ఈశ్వర్, చిట్టి పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

గుంటూరు మెడికల్: దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు ఐఎంఏ కార్యాలయంలో జాతీయ జెండాని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన తాత ముత్తాతల త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి డాక్టర్ బూసిరెడ్డి నరేందర్‌రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ విశ్వేశ్వరరావు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎలెక్ట్ డాక్టర్ గార్లపాటి నందకిశోర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ వెలగా మహేష్, సీనియర్ వైద్యులు డాక్టర్ బి.బి. అప్పారావు, డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, డాక్టర్ టి.సేవకుమార్, డాక్టర్ జె. హనుమంతరావు, డాక్టర్ నాగూర్ బాషా పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువకూడదు

గుంటూరు మెడికల్: దేశ స్వాతంత్య్రం కోసం ఎంతో మంది ప్రాణాల్ని త్యాగం చేశారని, వారిని నిత్యం స్మరించుకుంటూ దేశభక్తి పెంపొందించుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ నిమ్మల శేషయ్య సూచించారు. స్థానిక తారకరామ నగర్‌లోని మున్సిపల్ పార్క్ అభివృద్ధి కమిటీ, వివా స్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. స్కూలులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కె.ఎస్.పార్థసారథి, డాక్టర్ పి.శివాజీ, డాక్టర్ పూజిత, డాక్టర్ సోమశేఖర్,, కార్పొరేటర్ బుజ్జి, వికాస్ శంకరరావు, పార్క్ కమిటీ మెంబెర్స్, వివా స్కూల్ యాజమాన్యం, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్య్రం

గుంటూరు ఎడ్యుకేషన్: త్యాగ ధనుల పోరాట ఫలితమే స్వాతంత్య్రమని, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎదగాలని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం రింగ్‌రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాల్ని సాధించి, దేశాన్ని అగ్రగామిగా విజయపథంలో నడిపించాలని ఆకాంక్షించారు. తొలుత భాష్యం రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జెడ్ఈవో వరలక్ష్మి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

➡ నేటి యువతరం సాంకేతికతను ఉపయోగించుకుని ఉన్నతంగా ఎదిగి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం చంద్రమౌళీనగర్‌లోని మెయిన్ క్యాంపస్‌తో పాటు ఆర్టీసీ కాలనీ, ఎస్వీఎన్ కాలనీ, సాంబశివపేట, పట్టాభిపురం, గోరంట్ల, భాష్యం మెడెక్స్, ఐఐటీ క్యాంపస్‌లలో జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ పట్టాభిపురంలోని శ్రీ పూజిత స్కూల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు బోధనా పటిమతో విద్యార్థులను ప్రజ్ఞావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఐఎంఏ నేతలు

➡ దేశానికి స్వాతంత్య్రాన్ని సాధించిన పెట్టిన త్యాగధనుల్ని నిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రేష్ట హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గొట్టిపాటి నాగార్జున పేర్కొన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో గురువారం జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్య్ర సమరయోధుల వీర గాథలను బోధించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన రోబోటిక్ సైన్స్ ఎక్స్‌పో ప్రారంభించారు. కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అద్భుతాలు సాధించేందుకు రోబోటిక్ సైన్స్ ఎక్స్‌పో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులతో వైవిధమైన 40 ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్పెల్‌బీ, వ్యాసరచన, కర్రసాము పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. రత్తయ్య, ఎస్‌బీఐ డివిజన్ మేనేజర్ పి. శ్రీనివాస్, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ కె. బసవపున్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

➡ విద్యార్థులు దేశభక్తి భావాల్ని కలిగి ఉండాలని విశ్రాంత ఆర్మీ అధికారి సాంబశివరావు పేర్కొన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో గురువారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు దేశాభివృద్ధికి నడుం బిగించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని చాటుతూ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎస్. ఫ్రాన్సిస్‌రెడ్డి, డైరెక్టర్లు ఆరోన్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జోసఫ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అమీనాబేగం, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో వేడుకలు

గుంటూరు మెడికల్: బీజేపీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని జిల్లా సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు హాజరై, జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

➡ బీజేపీ ఆరో మండలం అధ్యక్షుడు సురేష్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో కొత్తపేట చిన్న మహాలక్ష్మి గుడి సెంటర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, కార్పొరేటర్ పోతురాజు సమత హాజరయ్యారు. మహాత్మాగాంధీ, కస్తూరి బా విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్యంలో చేరాలి

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు సైన్యంలో చేరి, దేశ రక్షణ–భద్రత విధుల్లో నిమగ్నం కావాలని పరమ విశిష్ట సేవా పతక గ్రహీత మేజర్ జనరల్ బొల్లిన వెంకటరావు పేర్కొన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో గురువారం నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జెండా ఎగురవేశారు. అనంతరం జాతీయ భద్రత, విద్యార్థుల విధులు, ప్రజల బాధ్యత అనే అంశంపై మాట్లాడారు. దేశ రక్షణ విభాగంలో చేరేందుకు అవసరమైన అర్హతలు, అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను గురించి వివరించారు. కళాశాల గౌరవ చైర్మన్ మన్నవ రాధాకృష్ణమూర్తి, చైర్మన్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ ఎస్. మధుసూదనరావు, ప్రిన్సిపాల్ ఎం.వి. నాగభూషణం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. యువత మత్తుకు దూరంగా దేశభక్తికి దగ్గరగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు చుక్కా నవీన్ కుమార్, ఏ. మంజుశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ సంగడిగుంటలోని బాపూజీ విద్యాసంస్థల్లో కమిటీ అధ్యక్షుడు సాధు శివశంకరరావు, కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు జెండా ఎగురవేశారు.

➡ చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలతో పాటు ఉర్దూ డీఐ కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పీఎంసీ వైస్ చైర్మన్ మల్లేశ్వరరావు, ప్రాథమిక పాఠాల హెచ్ఎం రాబియా బస్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

➡ కొత్తపేటలోని జలగం రామారావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ ఫర్హానా జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు కొడాలి ప్రసాద్, అనిల్ గత టెన్త్ ఫలితాల్లో 540కు పైగా మార్కులు పొందిన ఆరుగురు విద్యార్థులకు రూ.12వేలు నగదు, జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.సుధారాణి, వాసవీ జాగృతి క్లబ్ ప్రతినిధులు చంద్రశేఖర్, రత్నశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ స్కూల్లో జరిగిన వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు, శేషకుమారి దంపతులతో పాటు డైరెక్టర్ సాయి శ్రీకర్, భవ్యశ్రీ, ప్రిన్సిపాల్ కళ్యాణి, హెచ్ఎం మీనాక్షి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు సీఐడీ కార్యాలయంలో వేడుకలు

నగరంపాలెం: సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. సీఐడీ ఏడీ సెల్ ఎస్పీ పి.అనిల్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి అన్నింటి కంటే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో సీఐడీలు తిరుమలరావు, సత్యనారాయణ, విక్టర్, శివరామకృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి

కొరిటెపాడు(గుంటూరు): దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ అన్నారు. భారత జాతి ఐక్యంగా సాగించిన పోరాటాల ఫలితంగా లభించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల ఫలాల్ని మరింత అప్రమత్తతో సమైక్యతా భావనతో నిలబెట్టుకోవాలని, దానికి ప్రతి పౌరుడు బాధ్యతల్ని నిబద్ధతతో నెరవేర్చాలని పేర్కొన్నారు. పట్టాభిపురంలోని బజరంగ్ కార్యాలయంలో స్వాతంత్య్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బజరంగ్ ఫౌండేషన్ డైరెక్టర్లు జి.సుబ్బారావు, ఎస్.సమీర్‌నందన్, ప్రాజెక్టు మేనేజర్ సుధాకరరెడ్డి పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న సీఈఓ మురళీకృష్ణ, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు

సమరయోధుల త్యాగ ఫలితమే సుభిక్షం

పట్నంబజారు: నాటి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు దేశ ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఆయన కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్య్ర సమరయోధుల్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో...

గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్ఎం ఎం. రవికాంత్ జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాల్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తి అవసరం

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందించుకోవాలని గుంటూరు ఉప ఖజానాధికారి బోడపాటి సుజాత పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఏసీ కళాశాల ఎదుట ఉన్న సెయింట్ జోసఫ్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన వేడుకలకు పూర్వ విద్యార్థినిగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె జాతీయ జెండా ఎగురవేశారు. యువతరం దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్య ద్వారా జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలుగు జానపద కళలను పరిరక్షించాలి

తెలుగు జానపద కళలను ఆదరించి, పరిరక్షించాలని ప్రముఖ బుర్రకథ కళాకారుడు, శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ ఆచార్యులు షేక్ బాపూజీ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్‌బంగ్లారోడ్డులోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన బృందంతో తెలుగు జానపద బుర్రకథను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాపూజీ మాట్లాడుతూ విద్యార్థులు బుర్రకథపై ఆసక్తి కనబరిచినట్లయితే తానే స్వయంగా వారికి శిక్షణ ఇస్తానని చెప్పారు. ముందుగా పాఠశాల ప్రధాన కార్యదర్శి పి. రామచంద్రరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి కె. రామసుభాష్, ప్రిన్సిపాల్ హేమాంబ, హెచ్ఎం కృష్ణ ఉషశ్రీ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

➡ ఎస్వీఎన్ కాలనీలోని సుమేధ హైస్కూల్లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆర్మీ విశ్రాంత కల్నల్ గద్దె వెంకట బదరీ శివ శంకర్, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గత టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

➡ అరండల్‌పేటలోని కెనడీ స్కూల్లో జరిగిన వేడుకల్లో పాఠశాల వ్యవస్థాపకురాలు కె.సావిత్రి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు కె. శ్రీకాంత్‌బాబు, డాక్టర్ కె.శ్రీవిద్య వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐజాక్, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ రాజేంద్రనగర్‌లోని నెక్స్‌జెన్ కిడ్స్ స్కూల్లో ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ హేమలత జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె. శ్రీకాంత్‌బాబు, డాక్టర్ కె.శ్రీవిద్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ మారుతీనగర్‌లోని ఆపిల్ పాఠశాలలో డైరెక్టర్ భీమనాథం పేరిరెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ శ్రీలక్ష్మి, ఏవో లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ నగరంపాలెంలోని ప్రజ్ఞ స్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ ఎస్. చక్రనాగ్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ స్వాతంత్య్ర సమరయోధుల త్యాగఫలమే ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం సిద్ధించాయని శ్రీమేధ విద్యాసంస్థల చైర్మన్ అన్నా నందకిషోర్ పేర్కొన్నారు. కొత్తపేటలోని శ్రీమేధ క్యాంపస్‌లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు అకుంఠిత దీక్షతో చార్టర్డ్ అకౌంటెంట్లుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని కన్న విద్యాసంస్థల డైరెక్టర్ కన్న మాస్టారు పేర్కొన్నారు. రైలుపేటలోని కన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కన్న మాస్టారు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ అమరవీరుల త్యాగాలను మరువరాదని జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎండీ మున్ను తెలిపారు. సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా కళాశాలలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల డైరెక్టర్ బీఎస్ఆర్కే ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. రోహిణీదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

➡ ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండటం అలవర్చుకోవాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. గురువారం లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ స్కూల్లో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి నాయకులచే ప్రమాణ స్వీకారాన్ని చేయించి, బ్యాడ్జీలను ప్రదానం చేశారు. కర్రసాము, ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రైతునేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, సభ్యులు మదమంచి రవీంద్ర, గింజుపల్లి వరప్రసాదరావు, మాజీ ఉపాధ్యక్షుడు ఆలోకం పెద్దబ్బయ్య, జొన్నలగడ్డ రామారావు, ఏఎన్‌యూ విశ్రాంత రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు, పాటిబండ్ల నరేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లపాడు రైల్వే పరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకలు

లక్ష్మీపురం: దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్ఎం ఎం.రామకృష్ణ అన్నారు. నల్లపాడు రైల్వే పేరెడ్ గ్రౌండ్స్‌లో గురువారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డీఆర్ఎం జాతీయ పతాకావిష్కరణ చేశారు. రైల్వే పోలీసులు, ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు కవాతు నిర్వహించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లోని సీఆర్ పార్క్ ఎక్సర్సైజ్ వారియర్స్ ఆధ్వర్యంలో

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తిమ్మిశెట్టి సుబ్బారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకానికి గౌరవ వందనం పలికారు. ముఖ్య అతిథులుగా గా స్థానిక కార్పొరేటర్ బాబు, సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమానికి సీఆర్ పార్క్ కమిటీ అధ్యక్షులు రఫా ఆడమ్స్ అధ్యక్షత వహించగా, కార్యదర్శి ఆకిటి రామచంద్రుడు అతిథుల్ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, విశ్రాంత ఉద్యోగి షేక్ బాబు, సకల శ్యామ్, కె. బాబూరావు, సత్యనారాయణ, కట్ట వెంకటేశ్వర్లు, చందోలు శివ, పూర్ణచంద్రరావు, రాజ్యలక్ష్మి, శకుంతల, శివపార్వతి పాల్గొన్నారు.

➡ స్వాతంత్య్ర ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి కార్మికవర్గం సిద్ధం కావాలని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. మస్తాన్ దర్గా సెంటర్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, గుంటూరు నగర ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి మంగ శ్రీనివాసరావు ఎల్. శ్రీనివాసరావు, సెక్రటరీ ఎం.అస్లాంబేగ్, ఆర్. శివలింగ ప్రసాద్, షేక్ కరీముల్లా, షేక్ బాజీ బాబా పాల్గొన్నారు.

➡ కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్ వద్ద సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవఅధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి , నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

➡ అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి, సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మాతృభూమి స్వేచ్ఛ కోసం, ప్రజల బాగు కోసం జీవితాలను ధార పోసిన త్యాగధనులకు స్వాతంత్య్రం రోజు నివాళులర్పించాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపై ఉందని తెలిపారు.



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముస్తఫా



దేశ నాయకుల వేషధారణ చిన్నారులతో భాష్యం రామకృష్ణ



ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో దేశభక్తిని చాటుతూ విద్యార్థినుల ప్రదర్శన



జెండా వందనం చేస్తున్న మందపాటి, ఎమ్మెల్సీ ఏసురత్నం, మోదుగుల తదితరులు



జాతీయ జెండా ఎగురవేస్తున్న కన్న మాస్టారు



శ్రీమేధ క్యాంపస్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న అన్నా నందకిషోర్